# ఆంధ్రప్రదేశ్ శాసన సభ కార్యకలాపాలు

# LEGISLATIVE ASSEMBLY DEBATES

అధికార నివేదిక

OFFICIAL REPORT

**శుక్రవారం, మార్చి 4, 2011**

**13 వ శా. స. VII సమావేశం, వాల్యూం -- II సంబరు -- 4**

**శక సంవత్సరం - 1932, ఫాల్గుణం - 13**

## FRIDAY, THE 4th MARCH, 2011

**13 L.A. VII SESSION, VOL—II No. - 4**

***13 - Phalgun, 1932 - S.E.***

#


శాసనసభ సచివాలయం

పబ్లిక్ గార్డెన్స్

హైదరాబాదు - 500 004.

**LEGISLATURE SECRETARIAT**
**PUBLIC GARDENS**
**HYDERABAD**
**500 004.**

# ఆంధ్రప్రదేశ్ శాసన సభ
## ప్రధాన అధికారులు

| | | |
|---|---|---|
| ఉప సభాపతి | : | శ్రీ నాదెండ్ల మనోహర్ |
| కార్యదర్శి | : | శ్రీ ఎస్. రాజ సదారాం |
| అదనపు కార్యదర్శి | : | శ్రీ ఎం.వి.వి.సత్యానందం |
| ఉప కార్యదర్శులు | : | శ్రీ డి. నర్సింహులు<br>శ్రీ కె. సుభాష్ చంద్రబోసు<br>శ్రీమతి వి.గిరిజాసుందరి<br>శ్రీ కె. సత్యనారాయణ రావు |
| సహాయ కార్యదర్శులు | : | శ్రీ మహ్మద్ జహీరుద్దీన్<br>శ్రీ జి. వెంకటకృష్ణ<br>శ్రీ పి. బాలకృష్ణమాచార్యులు<br>శ్రీమతి వై. వెంకట రమణమ్మ<br>శ్రీమతి బి. నర్సమ్మ<br>శ్రీమతి టి. సుశీల<br>శ్రీ ఎమ్.వి.ఎస్. బాపిరాజు<br>శ్రీ జె. రామలింగేశ్వర రావు<br>శ్రీ ఎల్. తిరుమల రావు<br>శ్రీ కె. వెంకటేశ్వర రావు<br>శ్రీ హెచ్. ఎ. షఫీ<br>శ్రీ ఎం. విజయ రాజు<br>శ్రీ వి. రమేష్ కుమార్ |
| చీఫ్ రిపోర్టర్ | : | శ్రీ ఎస్. రామ నరసింహం |

------------

ఆంధ్రప్రదేశ్ శాసన సభ చర్చలు

అధికార నివేదిక

**( 13వ శాసన సభ )**
**(7వ సమావేశం : పదవ రోజు)**

**శుక్రవారం, మార్చి 4, 2011**

**సభ ఉ. గం. 9.00 లకు ప్రారంభమైనది**

**( గౌ. ఉప సభాపతి అధ్యక్ష స్థానంలో ఉన్నారు )**

----------

# విషయ సూచిక


1. సభా కార్యక్రమం
   వాయిదా తీర్మానాల అనుమతి గురించి
2. సభా కార్యక్రమం
   వాయిదా తీర్మానాల అనుమతి గురించి (కొనసాగింపు)
3. సభా కార్యక్రమం
4. అనధికార తీర్మానాలు
5. సభా కార్యక్రమం
   వాయిదా తీర్మానాల అనుమతి గురించి (కొనసాగింపు)
6. సభా కార్యక్రమం
   వాయిదా తీర్మానాల అనుమతి గురించి (కొనసాగింపు)
7. 2011–2012 సంవత్సరానికి వార్షిక ఆదాయ – వ్యయ పట్టిక (బడ్జెటు) పై సాధారణ చర్చ
8. 2011–2012 సంవత్సరానికి వార్షిక ఆదాయ – వ్యయ పట్టిక (బడ్జెటు) పై సాధారణ చర్చకు ఆర్థిక మంత్రి ప్రత్యుత్తరం


---------

(సభ ఉ. 9.00 గం.లకు ప్రారంభమైనది)
( గౌ. ఉప సభాపతి అధ్యక్ష స్థానంలో ఉన్నారు)

* * *

## సభా కార్యక్రమం
## వాయిదా తీర్మానాల అనుమతి గురించి

(సభ ప్రారంభం కాగానే కొందరు తెలుగుదేశం పక్షానికి చెందిన సభ్యులు తమ సీట్ల నుంచి లేచి "రాష్ట్రాన్ని సమైక్యంగా ఉంచండి, తెలుగు జాతిని చీల్చకండి" అని రాసి ఉన్న ప్లకార్డులు ప్రదర్శించసాగారు)

MR.DEPUTY SPEAKER: First, let me read out the notices given for Adjournment Motions. There were three notices given.

1) An Adjournment Motion given notice of by Sri G. Malleh Garu and others regarding "the need to form a separate Telangana State and passing of a resolution in this regard in the Legislative Assembly."

2) An Adjournment Motion given notice of by Sri G. Kishan Reddy Garu regarding "the need adopt a resolution by the Legislative Assembly for the formation of separate Telangana State."

3) An Adjournment Motion given notice of by Sri Julakanti Ranga Reddy Garu regarding "Payment of minimum wages to Contract Labour and Outsouring Employees working in Private and Government Sectors."

All the notices have been disallowed.

Question No. 3627 (31) has been postponed at the request of the Member.

## సభా కార్యక్రమం
## వాయిదా తీర్మానాల అనుమతి గురించి (కొనసాగింపు)

శ్రీ గాలి ముద్దుకృష్ణమ నాయుడు (నగరి) (మైక్ లేకుండా) : అధ్యక్షా, ప్రతిపక్షం లేకపోతే కోరం లేదు. ప్రతిపక్షం వెళ్లిపోతే సభలో 30 మంది కూడా లేకపోతే సభను నడుపుతారా? రూలింగ్ పార్టీకి చెందిన వారు 30 మంది కూడా లేరు.

MR.DEPUTY SPEAKER: You have assured yesterday during Floor Leaders Meeting that you will co-operate with the Chair in running the House.

శ్రీ గాలి ముద్దుకృష్ణమ నాయుడు: (మైక్ లేకుండా) రాష్ట్రాన్ని సమైక్యంగా ఉంచండి.

మిస్టర్ డిప్యూటీ స్పీకర్ః అవునండీ, మీ భావనలు, అభిప్రాయాలు మీ ఉపన్యాసంలో తప్పకుండా తెలపండి. మీకు సమయం కేటాయించినపుడు అందుకోసం ఉపయోగించుకోండి. బడ్జెట్ సమావేశంలో ప్రతి సభ్యునికి మాట్లాడే అవకాశముంది.

శ్రీ గాలి ముద్దుకృష్ణమ నాయుడుః (మైక్ లేకుండా) ప్రభుత్వ నిర్ణయాలు అమలుకావడంలేదు. ప్రభుత్వం ఉందో, లేదో ముఖ్యమంత్రి గారిని చెప్పమని చెప్పండి.

మిస్టర్ డిప్యూటీ స్పీకర్ః మీ అందరికీ మాట్లాడే అవకాశం బడ్జెట్ సమావేశంలో కల్పించినపుడు దానిని మీరు ఉపయోగించుకోండి.

(అంతరాయం)

అవునండీ, ముద్దుకృష్ణమ నాయుడు గారూ, మీరు లేవనెత్తిన అంశం పైననే బడ్జెట్ సమావేశంలో చర్చించండి.

శ్రీ గాలి ముద్దుకృష్ణమ నాయుడుః (మైక్ లేకుండా) ఒక ప్రకటన చేయమని చెప్పండి. వారికి ఏమి చెప్పారో చెప్పమండి. ముఖ్యమంత్రి గారిని ఒక స్టేట్‌మెంట్ చేయమని చెప్పండి. ముఖ్యమంత్రి గారు పదే పదే ఢిల్లీ వెళ్లి సోనియాగాంధీ గారిని, ప్రధానమంత్రి గారిని, ప్రణబ్ ముఖర్జీ గారిని, కోర్ కమిటీ సభ్యులను కలుస్తున్నారు. అక్కడ ఏమి చెబుతున్నారో, ఏమి నిర్ణయం తీసుకోబోతున్నారో మాకు చెప్పమనండి. ఈ రాష్ట్రాన్ని ఒకటిగా ఉంచమని చెప్పండి. కాంగ్రెస్ పార్టీ రాష్ట్రంలో చిచ్చు పెట్టింది కాబట్టి పరిణామాలకు ఆ పార్టీదే బాధ్యత.

మిస్టర్ డిప్యూటీ స్పీకర్ః అవునండీ, అదే అంశం పైన మీరు మాట్లాడండి. దానిని బట్టి ప్రభుత్వం స్పందిస్తుంది కదా. మీరు అ అవకాశాన్ని ఎందుకు ఉపయోగించుకోరు?

(అంతరాయం)

శ్రీ గాలి ముద్దుకృష్ణమ నాయుడుః (మైక్ లేకుండా) ఇది ప్రధాన సమస్య.

శ్రీ యరపతినేని శ్రీనివాసరావు (గురజాల) (మైక్ లేకుండా) ః రాష్ట్రాన్ని అగ్ని గుండంలోకి నెట్టింది ఈ కాంగ్రెస్ పార్టీ. చోద్యం చూస్తోంది.

MR.DEPUTY SPEAKER: You have assured to me during the Floor Leaders Meeting held yesterday that you will co-operate with the Chair in the smooth functioning of the House.

("జై సమైక్యాంధ్ర, జై జై సమైక్యాంధ్ర" అని కొందరు తెలుగుదేశం సభ్యులు నినాదాలు చేయసాగారు)

(సిపిఐ సభ్యులు శ్రీ జి.మల్లేశ్ "జై తెలంగాణ" అని నినాదాలు చేయసాగారు)

(నినాదాల కొనసాగింపు)

I would appeal to all parties to kindly co-operate with the Chair in running the House.

( ఈ దశలో కొందరు తెలుగుదేశం సభ్యులు పోడియంలోకి వచ్చారు)

Please go back to your seats. ముఖ్యమంత్రి గారు స్పందిస్తున్నారు. ఒక్క నిమిషం కూర్చోండి. ముద్దుకృష్ణమ నాయుడు గారు అడిగారు కదా! Mallesh garu, Please take your seat. The Leader of the House wants to speak.

శ్రీ ఎన్.కిరణ్‌కుమార్‌రెడ్డి (ముఖ్యమంత్రి) : మన సభను సజావుగా నడుపుకోవలసిన అవసరం కచ్చితంగా ఉంది. ప్రజా సమస్యలు చాలా ఉన్నాయి. I appeal to all the parties to cooperate in running the House. పదే పదే ముద్దుకృష్ణమనాయుడు గారు చెబుతున్నారు. అది తెలిసిన విషయమే. జస్టిస్ శ్రీకృష్ణ నేతృత్వంలో ఒక కమిటీని వేయడం జరిగింది. ఆ కమిటీ రిపోర్టు తీసుకొనేదానికి కూడా మీ పార్టీవారు రాలేదు. ఆ కమిటీ రిపోర్టు అధ్యయనం చేసిన తరవాత.............

(అంతరాయం)

ఒక్క నిమిషం ఓపిక పట్టండి. ఓపిక లేకుంటే ఎట్లా? ఆ కమిటీ రిపోర్టును అధ్యయనం చేసిన తరవాత అన్ని పార్టీల వారి ఒపీనియన్ అడిగేదానికి మరలా పిలుస్తారు. స్పష్టంగా మీ పార్టీ అభిప్రాయం ఏమిటో చిదంబరంగారి ముందు చెప్పండి. రాష్ట్రంలో గుర్తింపు పొందిన 8 పార్టీలు ఏ ఒపీనియన్ చెబుతాయో, దాని పైన...........

(ముందు మీ అభిప్రాయం చెప్పండి అని శ్రీ గాలి ముద్దుకృష్ణమనాయుడు అన్నారు)

తెలుగుదేశం పార్టీగానీ, కాంగ్రెస్ పార్టీగాని, మిగిలిన ఆరు పార్టీలు కూడా చిదంబరం కమిటీ ముందు వారి అభిప్రాయం చెప్పిన తరవాత కేంద్ర ప్రభుత్వం ఒక నిర్ణయానికి రావలసిన అవసరముంది. మీ ఒపీనియన్ చెప్పే సమయంలో మీ భావాలు ఏమున్నాయో ఆ కమిటీ ముందు చెప్పండి. చెప్పిన తరవాత ఒక నిర్ణయాన్ని కేంద్ర ప్రభుత్వం తీసుకోవడం జరుగుతుంది. దీనిలో రెండు అంశాలు ప్రధానంగా ఉన్నాయి. ఇది చాలా రోజుల నుంచి జరుగుతున్న అంశం. జస్టిస్ శ్రీకృష్ణ కమిటీ ఒక సంవత్సరం అధ్యయనం చేసిన తరవాత రిపోర్టు ఇచ్చింది. మనకు ఇక్కడ అసెంబ్లీ సమావేశాలు, కేంద్రంలో పార్లమెంట్ సమావేశాలు జరుగుతున్నాయి. కేంద్ర ప్రభుత్వం తేదీ నిర్ణయించిన తరవాత మన ఒపీనియన్ చెప్పిన తరవాత వారు నిర్ణయం తీసుకుంటారు. It is the procedure that is being followed. మనం అంతా ఫాలో కావలసిన అవసరముంది. I appeal to all the Members from all parties to kindly co-operate in running the House. మన సమస్యలు చాలా ఉన్నాయి. మనకు ఎగ్జామ్స్ రాబోతున్నాయి. లక్షలాది మంది ఎగ్జామ్స్ రాస్తున్నారు. ఇటువంటి పరిస్థితుల్లో ఎగ్జామ్స్ రాసేవారికి డౌట్‌ఫుల్ పరిస్థితి అనేది ఉండకూడదు. మనం అసెంబ్లీలో చర్చించుకుని అన్ని

అంశాలపైన వారికి సరైన మార్గం, సందేశం ఇవ్వవలసిన అవసరముంది. Once again, I appeal to all Members to kindly co-operate in running the House.

(సార్ మాకు అవకాశమివ్వండి అని తెలుగుదేశం సభ్యులు కోరారు)

శ్రీ గాలి ముద్దుకృష్ణమనాయుడుః అధ్యక్షా, ఇపుడే ముఖ్యమంత్రి గారు చెప్పారు. దీనికంతా కూడా ఎపుడు బీజాలు వేశారు?

MR.DEPUTY SPEAKER: Then why have you asked permission to speak? I have given you an opportunity to speak because you have assured me that the House will come into order.

శ్రీ గాలి ముద్దుకృష్ణమనాయుడుః 2000వ సంవత్సరంలో కాంగ్రెస్ పార్టీ ప్రతిపక్షంలో ఉండి, రాజశేఖరరెడ్డి గారు ప్రధాన ప్రతిపక్ష నాయకులుగా ఉన్నప్పుడు చంద్రబాబు నాయుడు గారిని ఓడించే దమ్ములేక, గెలవలేమని మాకు తెలంగాణ కావాలని ఈ రాష్ట్రంలో చిచ్చు పెట్టింది కాంగ్రెస్ పార్టీ. అదే విధంగా 2009 డిసెంబర్ 9వ తేదీనాడు చిదంబరం గారు అర్థాంతరంగా ఒక ప్రకటన చేశారు. దానిమీద రెండు ప్రాంతాల్లో ఉన్న తెలుగుదేశం, కాంగ్రెస్ పార్టీలకు చెందిన శాసనసభ్యులు, పార్లమెంటు సభ్యులు రాజీనామా చేశారు. 23వ తేదీన ఇంకొక స్టేట్‌మెంట్ ఇచ్చారు. జనవరిలో అఖిల పక్ష సమావేశం నిర్వహించారు. అందులో కాంగ్రెస్ పార్టీలో ఒపీనియన్ డివైడ్ అయింది, తెలుగుదేశం పార్టీలో ఒపీనియన్ డివైడ్ అయింది. మొత్తం పార్టీలు వారి అభిప్రాయం చెప్పారు. తర్వాత శ్రీకృష్ణ కమిటీని కేంద్ర ప్రభుత్వం నియమించింది. ఈ రోజు రాష్ట్రంలోనూ, దేశంలోనూ కాంగ్రెస్ పార్టీయే అధికారంలో ఉంది. తెలంగాణ విషయంలో ప్రణబ్ ముఖర్జీ నేతృత్వంలో ఒక కమిటీ కూడా వేశారు. సోనియాగాంధీ నోరు విప్పిందా సార్? ఏమి చేస్తుందో చెప్పిందా సార్?

ఉ.9.10

సోనియాగాంధీ గారు కూడా ఒక పొలిటికల్ పార్టీకి అధ్యక్షత వహిస్తున్నారు. కేంద్రంలో రూలింగ్ పార్టీలో ఉన్నారు. రాష్ట్రంలో కూడా రూలింగ్ పార్టీ ఆమె నాయకత్వంలో ఉంది. ముఖ్యమంత్రి గారు కూడా పని చేస్తున్నారు. కాబట్టి వాళ్ల అభిప్రాయం చెప్పకుండా శ్రీకృష్ణ కమిటీ రిపోర్టు ఇచ్చిన తరువాత ఆ నివేదిక అంతా ఇంటర్నెట్‌లో వస్తున్నది. అది రాలేదని ముఖ్యమంత్రి గారు మమ్మల్ని దూషిస్తున్నారు. మమ్మల్ని తప్పు పడుతున్నారు.

MR.DEPUTY SPEAKER: He has only enlightened you.

శ్రీ గాలి ముద్దుకృష్ణమ నాయుడు ః ముందు మీ అభిప్రాయం చెప్పండి. ఈ రాష్ట్రంలో మీరు పరిపాలనలో ఉన్నారు. (మైకు కట్ చేయబడింది) మీకు బాధ్యత లేదా? ముఖ్యమంత్రి గార్ని చెప్పమని చెప్పండి. ఆయన అభిప్రాయం చెప్పకుండా ప్రతిపక్షాన్ని అడగటమేమిటి?

మిస్టర్ డిప్యూటీ స్పీకర్ ః ముద్దు కృష్ణమ నాయుడు గారూ ఒక్క నిమిషం. Where are we going? Hon'ble Chief Minister has made an appeal to the House for its smooth functioning.

SRI GALI MUDDU KRISHNAMA NAIDU (without mike): Sir, the Chief Minister is the first citizen of the State. He is the Leader of this House. The entire State Government is functioning under his administration. Therefore, he has to take action. ప్రస్తుత పరిస్థితికి కాంగ్రెస్ ప్రభుత్వం, సోనియా గాంధీ గారే కారణం.

మిస్టర్ డిప్యూటీ స్పీకర్ ః దయచేసి కూర్చోండి.

(ఈ సందర్భంలో టిడిపి సభ్యులు "రాష్ట్రాన్ని సమైక్యంగా ఉంచండి, తెలుగు జాతిని చీల్చకండి " అని వ్రాసి వున్న పేపర్ ప్లకార్డులను పట్టుకుని "జై సమైక్యాంధ్ర " అని నినాదాలు చేస్తూ స్పీకర్ పోడియం వద్దకు చేరుకున్నారు)

మిస్టర్ డిప్యూటీ స్పీకర్ ః ఇప్పుడు మీరెందుకు మైకు అడిగారు? Then why have you asked for the permission to speak? Your have assured me that you will speak about bringing the House in Order. ఫ్లోర్ లీడర్స్ మీటింగ్‌లో ఇవాళ నుంచి మనం సభను సజావుగా నడుపుకుందామని అన్నారు కదా? ఎట్లాగండీ? కేంద్రం నిర్ణయం తీసుకోవాలని మీరే అంటున్నారు.

(పోడియం వద్దనున్న టిడిపి సభ్యుల "జై సమైక్యాంధ్ర " నినాదాల కొనసాగింపు)

శ్రీ మల్లు భట్టి విక్రమార్క (మధిర)ః అధ్యక్షా, through you, I just wanted to make an appeal to the Hon'ble Members of the Opposition. నాకు రెండు నిమిషాల సమయం ఇస్తే తరువాత వారు చెప్పాలనుకున్నది చెప్పుకోవచ్చు. నేను మీద్వారా ఒక్కటే అప్పీల్ చేస్తున్నాను. సభలో ఉన్నటువంటి సభానాయకులు కిరణ్‌కుమార్ రెడ్డి గారు సభను ఏ విధంగా నడుపుకోవాలనే దాని గురించి సభలో ఉన్నటువంటి సభ్యులందరికీ విజ్ఞప్తి చేశారు. అది కూడా ఎటువంటి విజ్ఞప్తి అంటే ప్రొసీజర్ గురించి చెప్పారు. విధి, విధానాలు, రాష్ట్రంలో ఉన్నటువంటి సమస్య, ఆ సమస్యను పరిష్కరించడానికి కేంద్ర ప్రభుత్వం గానీ, రాష్ట్ర ప్రభుత్వం గానీ ఏ విధంగా ఆలోచన చేసి శ్రీకృష్ణ కమిటీ వేశారో...... కమిటీ ద్వారా సమస్యను పరిష్కారం చేయడం కోసం ఆలోచన చేస్తున్నారు. దానికి సహకరించాలని ఆ రోజు చెప్పారు. తెలుగుదేశం పార్టీ మీద గానీ ఇంకెవరి మీదైనా గానీ ఎలిగేషన్స్ ఎక్కడా చేయలేదు. సమస్యను పరిష్కారం చేయడం కోసం ఒక పద్ధతిని ఏర్పాటు చేస్తే చివరకు ఆ పద్ధతిలో పార్టిసిపేట్ చేయడానికి కూడా దూరంగా ఉన్న తెలుగుదేశం పార్టీ వాళ్లా ఈ రోజు తెలంగాణా గురించి, సమైక్యాంధ్ర గురించి మాట్లాడేది అని నేను చాలా ఆవేదనతో, బాధతో చెబుతున్నాను.

ఇంకొక విషయం కూడా నేను మీ ద్వారా సభలో ఉన్న పెద్దల దృష్టికి తీసుకు రాదలచుకున్నాను. వారు (ముద్దుకృష్ణమ నాయుడు గారు) సభలో లేనటువంటి సోనియా గాంధీ గారి గురించి మాట్లాడారు. నేను పూర్తిగా దీన్ని తీవ్రంగా ఖండిస్తున్నాను. గౌరవ సీనియర్ శాసన సభ్యులకు ప్రొసీజర్ తెలియదని నేను చెప్పడం లేదు. ప్రొసీజర్ తెలిసి కావాలని సమస్య నుంచి తప్పించుకొని పారిపోవాలని చేసే ఆలోచనతో అభియోగాలు చేస్తున్నారు తప్ప ఇంక వేరే కాదని నేను భావిస్తున్నాను. సోనియాగాంధీ గారి గురించి మాట్లాడే ముందు మీ సభా నాయకులు ఎక్కడున్నారో ఒకసారి ప్రశ్నించుకోండి. నేను చాలా బాధపడుతున్నాను. గౌరవ ప్రతిపక్ష నాయకులు చంద్రబాబు నాయుడు గారు సభలో ఉండాల్సిన సమయంలో ఎక్కడున్నారు? మీ పార్టీకి చెందిన తెలంగాణా సభ్యులు మాట్లాడేటప్పుడు ఆయన సభలో ఉండరు. సీమాంధ్ర సభ్యులు మాట్లాడేటప్పుడు సభలో

ఉండరు. అంటే చివరకు మీ పార్టీలోనున్న సీమాంధ్ర సభ్యులు, తెలంగాణా సభ్యులు వాళ్లెవరు ఈ సభలో వున్నా ఆయన బయటకు వెళతారు. అంటే వాళ్లెవరూ సభలో లేని సమయంలో మాత్రమే సభలో రావడానికి ప్రయత్నం చేస్తున్నారు. చాలా దురదృష్టకరమైన పరిస్థితుల్లో మీరున్నారు. మేము కాదు. మేము సమస్యను పరిష్కారం చేయడం కోసం ప్రయత్నం చేస్తున్నాం. మీకు ఆలోచన లేదా? సీమాంధ్ర సభ్యులు మాట్లాడేటప్పుడు మీ నాయకుడు సభలోకి రావలసిన అవసరం లేదా? తెలంగాణా సభ్యులు మాట్లాడేటప్పుడు మీ నాయకుడు సభలోకి రావలసిన అవసరం లేదా? చివరకు మిమ్మల్ని (టిడిపి సభ్యులనుద్దేశించి) చూసి ఆయన సభనే వదిలిపెట్టి వెళ్లే పరిస్థితి వచ్చింది. దానికి నేను సిగ్గు పడుతున్నాను. ఇప్పటికైనా మించిపోయింది లేదు. పోడియం వద్ద ఉన్న సభ్యులు దయచేసి కూర్చుని..... మీ ఆఫీసులో కూర్చుని మాట్లాడుకుని...... ఈ సభ రాష్ట్రంలో ఉన్నటువంటి ప్రజల చేత ప్రజాస్వామ్య బద్ధంగా ఎన్నుకోబడి ఏర్పాటు చేయబడ్డ సభ. ఈ సభను అవమాన పరచడం కోసం గానీ, సభను ఆపడం కోసం గానీ, అడ్డుకోవడం కోసం గానీ  మీరు ప్రయత్నం చేస్తే, ప్రజాస్వామ్య వాదులుగా, సమస్యకు పరిష్కార మార్గం చూపించే ఆలోచన ఉన్న పార్టీగా ప్రజాస్వామ్యయుతంగా చర్చల ద్వారా పరిష్కారం చేయవలసిన పార్టీగా మేము ఒక్కటే అప్పీల్ చేస్తున్నాం. దయచేసి చర్చలో పాల్గొనండి. మీ సమస్యలకు సంబంధించి తెలంగాణా సమస్య కావచ్చు, ఆంధ్ర సమస్య కావచ్చు లేదా చివరకి తెలుగుదేశం పార్టీ సమస్య కావచ్చు. అది కూడా మీరు మైకు తీసుకుని స్పష్టంగా చెప్పండి. సభను నడిపించడానికి సహకరించాల్సిందిగా నేను మీ ద్వారా వారికి విజ్ఞప్తి చేస్తున్నాను.  ఎదుటి వారి మీద బురద చల్లే ఆలోచన చేయవద్దని నేను విజ్ఞప్తి చేస్తున్నాను.

("ఉంచండి, ఉంచండి, రాష్ట్రాన్ని సమైక్యంగా ఉంచండి " అని కొందరు టిడిపి సభ్యులు నినాదాలు కొనసాగించసాగారు)

MR.DEPUTY SPEAKER: What is this slogan here? సభా మర్యాదను ఈ విధంగా మనం కాపాడుకుంటామా? మన గౌరవాన్ని మనం పెంచుకోవాలా, లేదా? ఇదేమి పద్ధతండి? This is not proper. You had assured me yesterday that you will co-operate with the Chair in running the House.  You must cooperate.  దయచేసి సహకరించండి.  క్వశ్చన్ నెం.3898 మినిస్టర్ ఫర్ మేజర్ ఇండస్ట్రీస్......

(నినాదాల కొనసాగింపు)

This is not proper.  Please go back to your seats. దయచేసి మీ స్థానాలకు వెళ్లి కూర్చోండి.

(పోడియం వద్దనున్న టిడిపి సభ్యులచే "జై సమైక్యాంధ్ర " నినాదాల కొనసాగింపు)

House is adjourned for half an hour.

**(The House then adjourned at 9-18 AM for half an hour)**

ఉ.10.40

**(The House re-assembled at 10.40 AM with the Hon'ble Deputy Speaker in the Chair)**

....

## సభా కార్యక్రమం

(As soon as the House re-assembled, the Hon'ble Members belonging to TDP trooped onto the Podium raising slogans and carrying placards proclaiming 'Jai Samaikyandhra'.)

MR. DEPUTY SPEAKER: All the questions are postponed.

(The Hon'ble Members belonging to TDP continued sloganeering.)

One minute. Now Non-Official Resolutions will be moved by Sri Julakanti Ranga Reddy garu.

## అనధికార తీర్మానాలు

శ్రీ జూలకంటి రంగా రెడ్డి (మిర్యాలగూడ): అధ్యక్షా,

1. చేతివృత్తిదారుల సంక్షేమం కోసం పావలా వడ్డీ పథకం క్రింద సమగ్ర రుణ సౌకర్యాన్ని కల్పించి వారి ఉత్పత్తుల అమ్మకానికి మౌలిక వసతులను అభివృద్ధి పరచాలని ఈ సభ ప్రభుత్వానికి సిఫారసు చేస్తున్నది.

2. చేతివృత్తిదారులు రాష్ట్రంలో పెద్ద సంఖ్యలో ఉన్నారు. అందుకనే వారి సమస్యలను అనేకసార్లు సభ దృష్టికి తీసుకురావటం జరిగింది. అందుకనే ఈ సభలో తీర్మానం పెడుతున్నాము. ఎస్సీ, ఎస్టీ జనాభా దామాషాకు అనుగుణంగా ఏర్పాటైన ప్రత్యేక నిధి ద్వారా వారి జనావాసాలన్నింటికి సమగ్ర మౌలిక సదుపాయాల అభివృద్ధి కార్యక్రమాన్ని చేపట్టటం, దానిని నోడల్ ఏజెన్సీ ద్వారా నిర్వహించేందుకు తక్షణ చర్యలు తీసుకోవాలని ఈ సభ ప్రభుత్వానికి సిఫారసు చేస్తున్నది.

3. ఆరోగ్యశ్రీ పథక ప్రయోజనాలను ఆసుపత్రులలో చేర్చే అవసరంతో నిమిత్తం లేకుండా అన్ని వ్యాధులకు వర్తింపజేసేందుకు తక్షణ చర్యలు తీసుకోవాలని ఈ సభ ప్రభుత్వానికి సిఫారసు చేస్తున్నది.

MR. DEPUTY SPEAKER: Motions moved.

## సభా కార్యక్రమం
## వాయిదా తీర్మానాల అనుమతి గురించి (కొనసాగింపు)

(Slogans continued)

This is not proper. దయచేసి సభలో ఈ విధంగా స్లోగన్స్ చేయటం కరెక్ట్ కాదు. It is not proper. I request all the Floor Leaders to call back their Members.

(Slogans continued)

It is not proper at all. This is not proper at ll. Please don't raise any slogans in the House.

(Slogans continued)

All of you have agreed to run the House from today. Please ask your Members to co-operate.

(Slogans continued)

Please ask your Members to co-operate.

(Slogans continued)

Let us now take up General Discussion on Budget. If anyone of you wants to participate in the Budget, I will be happy. I request all the Members to utilize the opportunity. బడ్జెట్‌పై జరిగే సాధారణ చర్చలో పాల్గొని మీరు ఆ అంశంపై మాట్లాడే అవకాశముంది. దయచేసి మీరు ఆ అవకాశాన్ని ఉపయోగించుకోండి.

(Slogans continued)

మీకు అర్థం కానిదేంటంటే మీరు బడ్జెట్‌పై జరిగే సాధారణ చర్చలో పాల్గొని ఆ అంశంపై మీరందరూ మాట్లాడండి. దయచేసి ఈ విధంగా సభా సమయాన్ని వృధా చేయకండి. ముద్దు కృష్ణమ నాయుడు గారూ, ఈ రోజు నుంచి సభ బిజినెస్‌లో పాల్గొంటామని మీరు నిన్న మాట ఇచ్చారు కదా? దయచేసి మీ సభ్యులను సహకరించమని చెప్పండి. వాళ్లను తమ స్థానాల వద్దకు వెళ్లమని చెప్పండి.

( పోడియం వద్ద నున్న తెలుగు దేశం సభ్యులు '' జై సమైక్యాంధ్ర ..... చీల్చొద్దు చీల్చొద్దు రాష్ట్రాన్ని చీల్చొద్దు ........... తెలుగుజాతి మనది నిండుగ వెలుగుజాతి మనది '' అని గట్టిగా నినాదాలు చేస్తూ సభకు తీవ్ర అంతరాయం కలిగించసాగారు.)

I request the Minister for Legislative Affairs to make an Appeal now.

శ్రీ డి.శ్రీధర్ బాబు (శాసన సభ వ్యవహారాల శాఖ మంత్రి): అధ్యక్షా, ప్రొద్దున్న సభా నాయకులు గౌరవ ముఖ్యమంత్రి గారు సభ సజావుగా నడవడానికి ప్రతిపక్ష గౌరవ సభ్యులందరినీ సహకరించమని కోరడం

జరిగింది. ప్రతి రోజు కూడా మా పక్షాన కాంగ్రెస్ పార్టీకి సంబంధించి, ట్రెజరీ బెంచెస్‌కు సంబంధించిన వారందరి తరఫున ప్రతిపక్షాలకు సంబంధించిన గౌరవ సభ్యులందరినీ హౌస్ బిజినెస్ ట్రాన్సాక్షన్స్ జరిపే విషయంలో సహకరించమని కోరుతూనే ఉన్నాను. ఇప్పటి వరకు కూడా వారి నుండి ఒక పాజిటివ్ స్పందన కనపడడం లేదు. సీరియస్‌గా ప్రజా సమస్యలపైన మాట్లాడదామని వారు ఇప్పటికి కూడా అనుకోకపోవడం చాలా దురదృష్టకరం. ఒక పక్కన వారు రాష్ట్రంలో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని చెబుతున్నారు. సమస్యలున్నాయని చెబుతున్నారు. ఈ రోజు సమస్యల విషయంలో మాట్లాడదామని అనుకోకపోవడం వల్ల ఎవరికి ఇబ్బంది కలుగుతుందో ఒకసారి వారు ఆలోచన చేయాలి. ఈ రోజున రాష్ట్ర ప్రజలందరూ తమకు సంబంధించిన అనేక సమస్యలను, అంశాలను గౌరవ సభ్యులు ఈ సభ దృష్టికి తీసుకువస్తారా లేదా అని చూస్తున్నారు. ప్రొద్దున్న సభా నాయకులు, గౌరవ ముఖ్యమంత్రి గారు కూడా కోరడం జరిగింది. నిన్న గౌరవ ప్రతి పక్ష సభ్యులందరు కూడా చెప్పినట్లుగా ఈ రోజు నుంచి సభ సమయాన్ని వృధా చేయకుండా కృశ్చనవర్ తీసుకుందామని, తరువాత బడ్జెట్‌కు సంబంధించిన జనరల్ డిస్కషన్‌లో పాల్గొని వాళ్లు ఏం మాట్లాడదలచుకున్నారో ఆ అంశాల్ని చెప్పవలసిన ఆవశ్యకత ఉండినది. కాని వారికి చిత్తశుద్ధి ఉన్నట్లు కనపడడం లేదు. వారు దయచేసి సహకరించాలని, ఈ సభను నడిపిద్దామని కోరుతున్నాను.

(పోడియం వద్దనున్న సీమాంధ్ర తెలుగుదేశం సభ్యులు ''తెలుగుజాతి మనది నిండుగ వెలుగుజాతి మనది ..... జై సమైక్యాంధ్ర'' అంటూ గట్టిగా నినాదాలు కొనసాగించారు )

(At that juncture, the Hon'ble Members including the Floor Leader belonging to CPI moved towards the Podium raising slogans and carrying placards containing "తెలంగాణ ఏర్పాటుకై అసెంబ్లీలో తీర్మానం చేయాలి")

MR. DEPUTY SPEAKER: Mallesh garu, you are a Floor Leader. It is not proper.

(సిపిఐ పార్టీ ఫ్లోర్ లీడర్ తమ స్థానానికి వెళ్లి పోయారు )

శ్రీ ఆనం రామ నారాయణ రెడ్డి (ఆర్థిక శాఖ మంత్రి): అధ్యక్షా, తమ ద్వారా గౌరవ సభ్యులకు విజ్ఞప్తి చేస్తున్నాను. మన రాష్ట్ర వార్షిక బడ్జెట్‌ను మనం గడచిన ఆరు రోజుల క్రితం ప్రవేశపెట్టుకున్నాము. వార్షిక బడ్జెట్‌పై చర్చించటానికి అన్ని పక్షాల నాయకులు సమయం కోరారు. ఈ వార్షిక బడ్జెట్ మీద చర్చించటానికి తమరు అన్ని పక్షాల వారికి సమయాన్ని కూడా కేటాయించారు. ఇవ్వాళ ఆరవ రోజు జరుగుతోంది. ఈ ఆరవ రోజు వార్షిక బడ్జెట్‌పై చర్చకు చివరి రోజు అవుతుంది. ఇవ్వాళ తమరి ద్వారా ప్రధాన ప్రతిపక్షాన్ని, ఇతర పక్షాల నాయకులను కోరుతున్నదేమంటే ఈ ఆరవ రోజున బడ్జెట్ ప్రతిపాదనలపై మీ అభిప్రాయాలు, సూచనలు తప్పకుండా తెలియజేయాలని, అదే విధంగా మీ ఆలోచనలను ఈ ప్రభుత్వం పూర్తిగా తీసుకొని సమగ్రమైన సంక్షేమ, అభివృద్ధి ఫలాల్ని ఈ రాష్ట్ర ప్రజానీకానికి అందించాలనే ప్రక్రియలో ఈ రోజు ఆరవ రోజున జరిగే వార్షిక బడ్జెట్ ప్రతిపాదనల మీద ఈ చర్చను కొనసాగించాలని, అలాగే ఇవ్వాళ తప్పకుండా దీనిపై ఆర్థిక శాఖా మంత్రిగా నేను జవాబు చెప్పవలసిన బాధ్యత నా పైన ఉన్నది కాబట్టి దయచేసి గౌరవ సభ్యులను కోరేదేమంటే వారి అభిప్రాయాలను, సూచనలను తెలియజేస్తే ప్రభుత్వపరంగా తగిన చర్య తీసుకోవడం జరుగుతుంది. అలాగే ఇంకొక విషయమేమంటే కేవలం ఒక్క శాసన సభలోనే కాకుండా ఇవ్వాళ శాసన మండలిలో కూడా వార్షిక బడ్జెట్‌పై మాట్లాడుతున్నారు కాబట్టి అక్కడ కూడా జవాబు చెప్పవలసిన అవసరమున్నది. కాబట్టి బిజినెస్ అడ్వైజరీ కమిటిలో అన్ని పక్షాలు తమరి అధ్యక్షతన తీసుకున్న నిర్ణయానికి అనుగుణంగా ఇవ్వాళ గౌరవ సభా

నాయకులు, ముఖ్యమంత్రి గారు చేసిన సూచనలను, అలాగే శాసన సభా వ్యవహారాల మంత్రి గారైన శ్రీ శ్రీధర్ బాబు గారు చేసిన ప్రతిపాదనలను ఆమోదించి సమగ్రమైన చర్చలు జరిపి ఈ రాష్ట్ర వార్షిక బడ్జెట్‌పై ఆమోదం తెలపడానికి సహకరించాలని వారందరినీ కోరుతున్నాను.

ఉ10.50

MR.DEPUTY SPEAKER: Yes. Yes. General discussion on the Budget. ఫైనాన్స్ మినిస్టర్ గారు అన్నట్లు, మీరందరు కూడా ఆ చర్చలో పాల్గొనండి. తగిన సూచనలు, సలహాలను మీరిస్తే, ప్రభుత్వం తరఫు నుంచి మీకు రావాల్సిన జవాబు వస్తుంది. రాష్ట్ర ప్రజలకు మేలు చేసినట్లు అవుతుంది. సభ జరిగే విధంగా మీరందరు కూడా దయచేసి ప్రయత్నించండి.

(టీడీపీ సభ్యులు పోడియం వద్దనే నిలబడి " చీల్చొద్దు.. చీల్చొద్దు.. రాష్ట్రాన్ని చీల్చొద్దు " " జై సమైక్యాంధ్రా. జై జై సమైక్యాంధ్రా " అంటూ పెద్దపెట్టున నినాదాలు చేస్తూ – రాష్ట్రాన్ని సమైక్యంగా ఉంచండి తెలుగు జాతిని చీల్చకండి – అని రాసివున్న ప్లకార్డులను ప్రదర్శించారు. )

(సీపీఐ పార్టీ సభ్యులు పోడియం వద్దనే నిలబడి " తెలంగాణ రాష్ట్ర ఏర్పాటుకై అసెంబ్లీలో తీర్మానం చేయాలి" అని రాసివున్న ప్లకార్డులను ప్రదర్శించారు. )

MR.DEPUTY SPEAKER: Please call back your Members. Please call back your Members. Let us have a discussion on Budget. Please call back your Members.

(INTERRUPTIONS)

I am appealing to all the Members and the Floor Leaders. దయచేసి సభ జరిగే విధంగా మనందరం కూడా సహకరించాలండి. సభ గౌరవాన్ని కాపాడండి. General Discussion on the Budget అనేది ఖచ్చితంగా జరగాలి. మీ సూచనలు, మీ సలహాలను దయచేసి మంత్రి గారికి ఇవ్వండి.

(అంతరాయం కొనసాగింది)

The House is now adjourned for Half an Hour.

(The House then adjourned at 10.52 AM)

ఉ.11.30

(విరామానంతరం సభ తిరిగి ఉ.11.30 కి సమావేశమైనది. గౌ.ఉప సభాపతి అధ్యక్ష స్థానంలో ఉన్నారు)

## సభా కార్యక్రమం

## వాయిదా తీర్మానాల అనుమతి గురించి (కొనసాగింపు)

(కొందరు టిడిపి సభ్యులు కొందరు జై సమైక్యాంధ్ర, జై జై సమైక్యాంధ్ర అనే నినాదాలు చేస్తూ పోడియం దగ్గరకు వచ్చారు)

మిస్టర్ డెప్యూటీ స్పీకర్: జనరల్ డిస్కషన్‌లో మీరు పాల్గొనడానికి ఇది చక్కటి అవకాశం. దయచేసి మీరు ఈ అవకాశాన్ని ఉపయోగించుకోండి.

(కొందరు టిడిపి సభ్యులు జై సమైక్యాంధ్ర, జై జై సమైక్యాంధ్ర అనే నినాదాలు చేయసాగారు)

MR.DEPUTY SPEAKER: The Chair is willing to facilitate any discussion on the Budget. You can discuss the issue during the opportunity given. మీ సమస్య గురించి మాట్లాడేందుకు మీరు చర్చలో పాల్గొనండి.

(కొందరు టి.డి.పి సభ్యులు చీల్చొద్దూ, చీల్చొద్దూ, రాష్ట్రాన్ని చీల్చొద్దు అంటూ నినాదాలు చేయసాగారు)

(టిడిపి సభ్యులు కొందరు జై సమైక్యాంధ్ర, జై జై సమైక్యాంధ్ర అనే నినాదాలు కొనసాగించారు)

(టి.డి.పి సభ్యులు కేంద్రం వెంటనే నిర్ణయం తీసుకొని రాష్ట్రంలో అనిశ్చితిని తొలగించాలి అని రాసి ఉన్న ప్లకార్డును చూపించసాగారు)

(తెలుగు జాతి మనది, నిండుగ వెలుగు జాతి మనది అంటూ కొందరు టి.డి.పి సభ్యులు పోడియం దగ్గర నిలబడి నినాదాలు చేయసాగారు)

MR.DEPUTY SPEAKER: Are we not getting tired of these slogans everyday? దయచేసి సభ సజావుగా జరుపుకునేందుకు అందరూ సహకరించాలి.

(తెలుగు జాతి మనది, నిండుగ వెలుగు జాతి మనది అంటూ కొందరు టి.డి.పి సభ్యులు పోడియం దగ్గర నిలబడి నినాదాలు కొనసాగించారు)

మిస్టర్ డెప్యూటీ స్పీకర్ః మీరు చర్చల్లో పాల్గొని మీ అభిప్రాయాలు, సూచనలు చేయండి. Before I ask the Minister for Finance, I am giving you another opportunity. Yes Jaya Prakash Narayan Garu from Lok Satta Party, would you like to contribute something?

(కొందరు టిడిపి సభ్యులు జై సమైక్యాంధ్ర, జై జై సమైక్యాంధ్ర అనే నినాదాలు కొనసాగించారు)

MR.DEPUTY SPEAKER: Please go back to your seats. గౌరవ సభ్యులందరూ బడ్జెట్‌పైన చర్చించడానికి మీకున్న అభిప్రాయాలు, సూచనలు రాష్ట్రానికి ఉపయోగపడేవి ఖచ్చితంగా మీరు మీ ప్రసంగంలో చెప్పండి.

(కొందరు టిడిపి సభ్యులు జై సమైక్యాంధ్ర, జై జై సమైక్యాంధ్ర అనే నినాదాలు కొనసాగించారు)

MR.DEPUTY SPEAKER: I request the Floor Leaders to please call back your Members. Before the Hon'ble Minister for Finance starts his reply, I am giving another opportunity to the Hon'ble Members. I request you to please utilize the opportunity.

(టిడిపి సభ్యులు కొందరు జై సమైక్యాంధ్ర, జై జై సమైక్యాంధ్ర అనే నినాదాలు కొనసాగించారు)

డా. జయ ప్రకాష్‌నారాయణ్ (కూకట్‌పల్లి) ః అధ్యక్షా, సభా హద్దులు లేకుండా .............

MR.DEPUTY SPEAKER: It is an unfortunate situation right now Jaya Prakash Narayan Garu. Try to give any suggestions or opinions to the Hon'ble Minister for Finance and I think he will be able to reply.

డా. జయ ప్రకాష్ నారాయణ్ః అధ్యక్షా, బడ్జెట్‌పైన సాధారణ చర్చ లేకుండా మంత్రి గారు సమాధానం చెప్పడం సరైన పద్దతి కాదు. ఈ సభలో బడ్జెట్‌పైన చర్చకు రాని పరిస్థితులు నెలకొన్నాయి కాబట్టి నా మనవి ఏమిటంటే ప్రతిపక్ష పార్టీల సభ్యులతో మాట్లాడి మీరే ఒక నిర్ణయం తీసుకుంటే బాగుంటుంది. నేనిప్పుడు మాట్లాడటానికి సిద్దంగా ఉన్నాను. కానీ మాట్లాడటానికి అనువైన పరిస్థితులు లేకపోతే మాట్లాడినా ఉపయోగం ఉండదనుకుంటున్నాను.

MR.DEPUTY SPEAKER: You were also a part of the Floor Leaders' Meeting yesterday. ఫ్లోర్ లీడర్స్ మీటింగులో గౌరవ సభ్యులందరికీ నేను పదే పదే మనవి చేసిందేమిటంటే గౌరవ సభ్యులందరు సహకరిస్తేనే మనం సభను సజావుగా నడుపుకోగల్గుతాం. ఈ రోజు మనం లిస్ట్ చేసుకున్న అజెండా ప్రకారం ఆర్థిక మంత్రిగారి రిప్లై ఉంటుంది. We have already wasted

10 days of our business. Today definitely the Minister for Finance has to give his reply. If you want to make any suggestions, feel free to make. The Minister will be happy to reply.

(కొందరు టిడిపి సభ్యులు జై సమైక్యాంధ్ర, జై జై సమైక్యాంధ్ర అనే నినాదాలు కొనసాగించారు)

డా. జయ ప్రకాష్ నారాయణ్: అధ్యక్షా, సభను ఆర్డర్‌లో పెడితే సంతోషం. లేదంటే I still have to go on record కాబట్టి .................... I am prepared. I leave it you.

MR.DEPUTY SPEAKER: Yes, please continue.

## 2011-2012 సంవత్సరానికి వార్షిక ఆదాయ – వ్యయ పట్టిక (బడ్జెటు) పై సాధారణ చర్చ

డా. జయ ప్రకాష్ నారాయణ్: అధ్యక్షా, చాలా అసాధారణ పరిస్థితులలో ఈ చర్చలో పాలు పంచుకోవాల్సి వస్తున్నది. బడ్జెట్ గురించి ఈ సభ నుంచి ఏ మాత్రం స్పందన లేకపోతే ఆర్థిక మంత్రి గారు ఏం చెప్పినా కూడా అది వినాల్సి వస్తుంది. ఇది చాలా బాధాకరమైనప్పటికి కూడా గౌరవ ప్రతిపక్ష సభ్యుల ఆందోళనను, ఆవేదనను గమనిస్తూనే మన్నించమని వేడుకుంటూ కొన్ని కీలకమైన అంశాలను మీ ద్వారా సభ దృష్టికి తేదల్చుకున్నాను. నేను మొట్ట మొదటగా ఆర్థిక మంత్రి గారిని అభినందిస్తున్నాను. ఎందుకంటే వారు ప్రవేశపెట్టిన తొలి బడ్జెట్‌లో స్థూలమైన అంశాలను అంటే మ్యాక్రో ఎకనామిక్ ఇండికేటర్స్ చూసినట్లైతే రాష్ట్రంలో మిగతా విషయాలలో పరిస్థితులు ఎంత అధ్వాన్నంగా ఉన్నప్పటికీ స్థూలమైన విషయాలలో చూస్తే fiscal discipline కోసం ప్రయత్నం కనిపిస్తున్నది. 2009-10 సంవత్సరంలో ఆర్థిక మంత్రి గారు ఇచ్చిన వివరాల ప్రకారం ద్రవ్యలోటు 4 శాతం టార్గెట్ ఉంటే 3.4 శాతానికి కుదించారు. నడుస్తున్న సంవత్సరంలో ప్రస్తుత అంచనా ప్రకారం రాష్ట్ర స్థూల ఆదాయం 2.6 శాతం. ద్రవ్యలోటు బడ్జెట్‌లో తగ్గవలసింది పోయి ఇంకా పెరిగింది. అయినా కూడా ఆ మేరకు వారిని అభినందించాలి.

(టిడిపి సభ్యులు కొందరు జై సమైక్యాంధ్ర, జై జై సమైక్యాంధ్ర అనే నినాదాలు చేయసాగారు)

మేడి పండు చందంగా చూడటానికి అంకెలు బాగుంటే సరిపోవు. 2010-11 సంవత్సరాన్ని 2011-12 సంవత్సరంతో కలిపితే రాష్ట్ర ప్రభుత్వం చేసిన నికర అప్పు ఒక లక్షా నలభై వేల కోట్ల రూపాయలకు చేరుకుంటుంది. ఈ సంవత్సరం ఈ బడ్జెట్‌లోనే పదిహేడు వేల కోట్ల రూపాయలు కొత్తగా రాష్ట్ర ప్రభుత్వ నికర అప్పు. దీంట్లో మనం చెల్లించే డబ్బు కాకుండా ఇరవై ఆరు వేల కోట్ల రూపాయలు ఖర్చు పెడుతున్నారు. కానీ చెల్లించే డబ్బు ఉన్నది కాబట్టి దానిని లెక్కకు తీసుకోకుండా నెట్ బారోయింగ్స్ తీసుకుంటే పదిహేడు వేల కోట్ల రూపాలున్నది. అంటే వచ్చే ఏడాది నాటికి రాష్ట్ర ప్రభుత్వ నికర అప్పు లక్షా అరవై వేల కోట్ల రూపాయలు దాటుతుంది. అంటే రాష్ట్రంలోని ఎనిమిది కోట్ల జనాభాకు తలసరి ఇరవై వేల రూపాయల అప్పు ఉంటుందంటే ఇది చిన్న విషయం కాదు.

(INTERRUPTIONS CONTINUED)

మూడవది మ్యాక్రో ఎకనామిక్ ఇండికేటర్స్‌లో బాధాకరంగా కనిపిస్తున్నదేమిటంటే ఉన్నకొద్దీ చేసిన అప్పులకంటే మనం నిర్మాణం చేస్తున్న ఆస్తుల విలువ తగ్గుతున్నది. పెద్దలు రోశయ్య గారు బడ్జెట్‌ను ప్రవేశపెట్టినప్పుడే 2010-11 సంవత్సరానికి అంతకు ముందు సంవత్సరంతో పోలిస్తే రెండు వేల కోట్ల రూపాయలు అస్సెట్ క్రియేషన్‌ను తగ్గించారు. పదహారు వేల కోట్ల రూపాయలలో ఆస్తులు పద్నాలుగు వేల కోట్లకు వచ్చాయి. ఇప్పుడు సవరించిన బడ్జెట్ అంచనాల ప్రకారం మరొక పందొమ్మిది వందల కోట్ల రూపాయలు తగ్గుతుందంటున్నారు. అంటే గత సంవత్సరం కంటే నాలుగు వేల కోట్ల రూపాయల ఆస్తుల నిర్మాణం తగ్గుతుంది. అంటే పదిహేడు వేల కోట్ల రూపాయలు ఈ సంవత్సరం అప్పు చేస్తే కేవలం పన్నెండు వేల కోట్ల రూపాయలు ఇది కూడా ఇప్పుడు సవరించిన అంచనాలు కొనసాగితే పన్నెండు వేల కోట్ల రూపాయలు మాత్రమే మీరు ఆస్తులు నిర్మాణం చేస్తున్నారు, ఇది ఖచ్చితంగా చాలా నెగటివ్ ఇండికేటర్.

మౌలిక అంశాల గురించి లోతుకు వెడితే వ్యవసాయం గురించి ప్రభుత్వానికున్న ఆలోచన, అవగాహన, దూరదృష్టి గాని చూస్తే చాలా బాధాకరంగా ఉన్నది. ఒక పక్కన ఉత్పత్తి పెరుగుతున్నదని గర్వంగా చెప్పుకుంటున్నాము, చాలా సంతోషం. ఈ సంవత్సరం కేవలం ఆహారధాన్యాల ఉత్పత్తే ఒక కోటి తొంబై నాలుగు లక్షల టన్నులు. గత సంవత్సరం ఒక కోటి యాభై ఆరు లక్షలుంటే ఈ సంవత్సరం ముప్పై నాలుగు లక్షల టన్నులు పెరిగిందన్నారు.

ఉ. 11.40

డా. జయప్రకాష్ నారాయణ్: (కం) నాలుగు వేల కోట్ల రూపాయలు ఆస్తుల నిర్మాణం తగ్గుతుంది. అంటే అప్పు చేసి పప్పు కూడు అవుతోంది. పదహేడు వేల కోట్ల రూపాయలు ఈ సంవత్సరం అప్పు చేస్తే, కేవలం పన్నెండు వేల కోట్లు మాత్రమే, ఇది కూడా ఇప్పుడు సవరించిన అంచనాలు కొనసాగితే పన్నెండు వేల కోట్ల రూపాయలు మాత్రమే మీరు ఆస్తుల నిర్మాణం చేస్తున్నారు. ఇది ఖచ్చితంగా చాలా నెగెటివ్ ఇండికేటర్ అధ్యక్షా. ఇక లోతుకు వెళితే, అంటే మౌలికమైన అంశాల్లోకి .......

(ప్రధాన ప్రతిపక్ష పార్టీకి చెందిన కొందరు సభ్యులు సర్వ శ్రీ వెలగపూడి రామకృష్ణబాబు, గవిరెడ్డి రామానాయుడు, సీవేరి సోము, పర్వత శ్రీసత్యనారాయణ మూర్తి, వి. జోగేశ్వరరావు, పెందుర్తి వెంకటేష్, చందన రమేష్, టి.వి. రామారావు, బూరుగుపల్లి శేషారావు, శ్రీమతి తానేటి వనిత, చిన్నం రామకోటయ్య, వెంకట బాలవర్ధనరావు, కె.ఇ. ప్రభాకర్, పి.అబ్దుల్ ఘని, బి.కె.పార్థసారధి, పల్లె రఘునాథ రెడ్డి మరియు ఎ. వెంకట ప్రవీణ్‌కుమార్ రెడ్డి తదితరులు ప్లకార్డులు చేతబూని, "జై సమైక్యాంధ్ర, జై, జై సమైక్యాంధ్ర అంటూ, రాష్ట్రాన్ని సమైక్యంగా ఉంచాలంటూ, చీల్చొద్దు" అంటూ వెల్‌లో గౌరవ ఉప సభాపతి స్థానానికి అడ్డుగా నిల్చొని నినాదాలు చేస్తూ సభకు అంతరాయం కల్గించసాగారు).

(అదే సమయంలో ప్రధాన ప్రతిపక్ష పార్టీకి చెందిన మరికొంత మంది కొందరు సభ్యులు, సర్వ శ్రీ గాలి ముద్దుకృష్ణమ నాయుడు, దేవినేని ఉమామహేశ్వరరావు, ధూళిపాళ్ల నరేంద్ర కుమార్, కె.ఇ. కృష్ణమూర్తి, ప్రత్తిపాటి పుల్లారావు తదితరులు వారి స్థానాల్లో నిల్చొని "జై సమైక్యాంధ్ర, జై, జై సమైక్యాంధ్ర అంటూ, రాష్ట్రాన్ని

సమైక్యంగా ఉంచాలంటూ, చీల్చొద్దని" అంటూ  ప్లకార్డులు చేతబూని నినాదాలు చేస్తూ సభకు అంతరాయం కల్గించసాగారు).

డా. జయప్రకాష్ నారాయణ్: అధ్యక్షా, వ్యవసాయాన్ని గూర్చి ప్రభుత్వం అనుకున్నటువంటి ఆలోచన గానీ, అవగాహన గానీ, దూరదృష్టిని గానీ చూస్తే చాలా బాధకరంగా ఉంది. ఒకప్రక్కన  ఉత్పత్తి పెరుగుతుందని గర్వంగా చెప్పుకుంటున్నారు. సంతోషమే. కోటి  తొంభై లక్షల టన్నులు ఈ సంవత్సరం కేవలం ఆహార ధాన్యాల ఉత్పత్తే గత సంవత్సరం కోటి యాభై ఆరు లక్షల టన్నులుంటే, ముప్పై నాలుగు లక్షల టన్నులు పెరిగిందన్నారు. అలాగే 2009వ సంవత్సరంలో రెండు కోట్ల తొమ్మిది లక్షల టన్నుల ఆహార ధాన్యాలను ఉత్పత్తి చేయడం రికార్డని అన్నారు. అదీ సంతోషమే.  జనాభా ఆ మేరకు పెరగట్లేదు. జనాభా పెరుగుదల ఆంధ్ర ప్రదేశ్‌లో దాదాపు ఆగిపోయింది. జనాభా స్థిరీకరణ స్థాయికి, stabilization వరకు మనం వచ్చేశాం. అది మన ప్రజల విజ్ఞత పుణ్యమా అని చెప్పని. మరి ఉత్పత్తి పెరుగుతోంది. అయినా కూడా  పెరిగిన ఉత్పత్తిని అమ్ముకునే అవకాశం కూడా రైతులకు చేయకుండా, రైతులకు రేట్లొచ్చే ఏర్పాటు చేయకుండా, వ్యవసాయ రంగం ఆదాయం లేక తీవ్రమైన సంక్షోభంలో ఉంటే, ఇప్పటికీ కూడా ఈ పాత కాలపు పుచ్చుపట్టిన విధానాన్ని, వ్యవసాయాన్ని నాశనం చేసే విధానాల్ని, రైతులను, కౌలుదారుల్ని బీదలుగా చేసే విధానాల్ని చేపడుతున్నారు.

(ప్రధాన ప్రతిపక్షపార్టీకి చెందిన కొందరు  సభ్యులు పోడియం వద్ద  గౌరవ ఉప సభాపతికి అడ్డుగా నిల్చొని ప్లకార్డులు చేతబూని  నినాదాలు చేస్తూ సభకు అంతరాయం కల్గించసాగారు.)

అధ్యక్షా, ఈ బడ్జెట్‌లో నేను ఆశించాను. ఏమిటంటే, వ్యవసాయోత్పత్తులు పెరుగుతున్నప్పుడు  ఇవాళ ఆ వ్యవసాయం వల్ల పంటను పండించే రైతు, అదే విధంగా  కౌలుదారు బాగుపడే విధానాల్ని చేపడతారని నేను ఆశించాను. ఇప్పటికీ కూడా శాశ్వత ప్రాతిపదికన ఈ రాష్ట్రం నుంచి వ్యవసాయోత్పత్తిని దేశంలో ఎక్కడైనా రైతు తాను పండించిన పంటను అమ్ముకునే ఏర్పాటు చేస్తుందనే విషయమై ప్రభుత్వం సిద్ధంగా కనబడడం లేదు. బడ్జెట్ ప్రసంగంలో ఎక్కడా ఆ మాట ప్రసావన లేదు.  ఇప్పటికీ  కూడా రాష్ట్రావసరాలకు మించి వ్యవసాయోత్పత్తి ఉన్నా కూడా, గోడౌన్స్‌లో స్టాక్స్ మూలుగుతున్నా,  దేశం మొత్తంలో దాదాపుగా ఇవాళ ఒక

బియ్యమే రెండు కోట్ల టన్నులు ప్రభుత్వ గోడౌన్స్‌లో ఉన్నప్పటికీ కూడా అంటే అవసరానికి మించిన స్టాక్స్ ప్రభుత్వం వద్ద ఉంది. అయినప్పటికీ విదేశాల్లో బియ్యానికి గిరాకీ ఉన్నా కూడా బి.పి.టి.  రకానికి చెందిన బియ్యం గానీ, మన రాష్ట్రంలో బాగా పండించే బియ్యాన్ని, ఇక్కడ బాగా అవసరానికి మించి ఉత్పత్తి చేస్తోన్న బియ్యాన్ని  ఇతర రాష్ట్రాలకు వెళ్లి అమ్ముకునే శాశ్వత ఏర్పాటును ప్రభుత్వం కల్పించడం లేదు. అదే విధంగా విదేశాల్లో రేటుంటే, అమ్ముకునే అవకాశాల్ని కూడా కల్పించడం లేదు. "అమ్మ  పెట్టనూ పెట్టదు, అడుక్కోనివ్వదు" అనే చందంగా ప్రభుత్వం వ్యవహరిస్తోంది.

అధ్యక్షా, అలాగే వరదలను ఎదుర్కొన్నాం. ఇండ్ల నిర్మాణం గురించి కూడా చెప్పుకున్నాం. కానీ ఈ ప్రభుత్వం  కనీసం ఉప్పుడు బియ్యాన్ని విదేశాల్లో గిరాకీ ఉంటే,  చెడిపోయిన ధాన్యాన్ని ఉప్పుడు బియ్యంగా మాత్రమే మార్చడమే శాశ్వతం అని చెప్పి కూడా, ఉప్పుడు బియ్యాన్ని విదేశాల్లో అమ్మించే ఏర్పాటు కూడా

చేయలేక పోయింది. రైతులకు చాలా తీవ్రమైన ద్రోహం జరుగుతోంది. రైతులు బి.పి.టి. బియ్యం ఎగుమతి కోసం ఇంత కాలం పోరాడితే చివరకు ఒక లక్ష టన్నులు.

అధ్యక్షా, ఈ రాష్ట్రంలోనే కనీసం నలభై, యాభై లక్షల టన్నుల బి.పి.టి. బియ్యం అమ్మకానికి సిద్ధంగా ఉన్నాయి. ఆ అవకాశం లేకుండా పోయింది. అలాగే నేను ఇవాళ ఒక ప్రశ్న ప్రభుత్వాన్ని అడిగాను. అది చర్చించే అవకాశం లేకుండా పోయింది.

(ప్రధాన ప్రతిపక్షపార్టీకి చెందిన కొందరు సభ్యుల చేత సభకు అంతరాయం)

MR. DEPUTY SPEAKER: Yes, Minister for Finance.......

శ్రీ ఆనం రామనారాయణ రెడ్డి : అధ్యక్షా, గౌరవనీయులైనటువంటి సభ్యులు సభలో మాట్లాడేటప్పుడు మీ స్థానాన్ని ఉద్దేశించి సభ్యులెవరైనా సరే మాట్లాడాల్సినటువంటి అవసరముంది. అటువైపు ఉన్నటువంటి సభ్యులు గానీ, ఇటువైపు ఉన్నటువంటి మంత్రులు గానీ మాట్లాడేటటువంటి సందర్భంలో మీకూ సభ్యులకు మధ్య అడ్డుగోడగా ఇక్కడ ప్రతిపక్షంలో ఉన్నటువంటి కొంత మంది సభ్యులు నిలబడి, అసలు మీ యొక్క స్థానామే మాకు కనబడనటువంటి విధంగా ఉంది. కనీసం నేను తమరి ద్వారా గౌరవ సభ్యులను కోరేది ఏమిటంటే, మాట్లాడేటటువంటి సభ్యులకు, మీకు మధ్య అడ్డుగోడగా ఉండొద్దని చెప్పి, మీరు కనబడే విధంగా సభ్యులకు మాట్లాడే అవకాశం ఇవ్వమని చెప్పి నేను గౌరవ సభ్యులందరినీ కోరుతున్నాను.

(అంతరాయం)

MR. DEPUTY SPEAKER: Let the Hon'ble Member complete. Yes, Jayaprakash Narayan garu....

డా. జయప్రకాష్ నారాయణ్: అధ్యక్షా, అట్లాగే మంత్రి గారు బడ్జెట్ ప్రసంగంలో చెప్పారు. ఏమిటంటే, రెండు కోట్ల మూడు లక్షల టన్నుల పండ్లు, కూరగాయలు మన రాష్ట్రంలోని రైతులు ఉత్పత్తి చేస్తున్నారని.

అధ్యక్షా, రెండు కోట్ల మూడు లక్షల టన్నుల పండ్లు, కూరగాయలు ఉత్పత్తి చేస్తుంటే, కనీసం రెండు శాతం కూడా, ఆ ఉత్పత్తి చేసిన పండ్లు కూరగాయల ప్రాసెసింగ్ కోసం కూడా మన రాష్ట్రంలో ఏర్పాట్లు లేవు. నేను చాలా జాగ్రత్తగా దుర్భిణి వేసి బడ్జెట్ పాఠాన్ని చూశాను. ఎక్కడన్నా ఈ కుళ్లిపోయినటువంటి ఆహారోత్పత్తులు పండ్లు గానీ, కూరగాయలు గానీ వాటిని ప్రాసెసింగ్ చేసి రైతులకు మంచి రేటొచ్చి, వినియోగదారులకు రేటు పెరగకుండా ఉండేందుకు మేము ఏర్పాట్లు చేస్తున్నాం,

వ్యవసాయ అనుబంధ పరిశ్రమల కోసం ప్రత్యేకంగా ఎక్కువ శాతం చర్యలు మేము చేపడుతున్నామనే ఒక మాట వస్తుందేమోనని నేను చూశాను. కానీ ఎక్కడా ఆ మాట ప్రసంగంలో కనిపించలేదు.

అధ్యక్షా, రాష్ట్రంలో మొత్తం స్థూల ఉత్పత్తిలో రెండు కోట్ల మూడు లక్షల టన్నుల పండ్లు, కూరగాయల ఉత్పత్తి ఉంటే, కుళ్లిపోయే పంటలది, కేవలం ఎనిమిది లక్షల తొంభై వేల టన్నుల మేరకే పడిపోయింది. ఎక్కడ

కూడా వ్యవసాయోత్పత్తుల పేరు గురించిన ప్రస్తావన ఉండదు. అలాగే ఎక్కడ కూడా వ్యవసాయ అనుబంధ పరిశ్రమల ఏర్పాటు గురించిన ప్రస్తావన లేదు. ఇవాళ ఉల్లిపాయల ధర పెరిగిపోయిందని రాజకీయ పార్టీల్లో ...........

అయ్యా, నాకు కనీసం స్పీకర్ గారు కనిపించే విధంగా చూడండి.

ఉల్లిపాయ ధర పెరిగితే, దేశమంతటా దుమారం చెలరేగుతుంది. రాజకీయ పార్టీలన్నీ బయపడిపోతాయి. ఎందుకంటే ఎన్నికల్లో ఓడిపోతామనే విషయం వెంటాడుతుంది. ఆ విధంగా పెరిగిన ఉల్లిపాయ ధర మూణ్ణెల్ల లోపల అమాంతం అథ: పాతాళంలోకి కుంగిపోతున్నాయి. ఆ రైతులు పదుల వేల రూపాయల్లో పెట్టుబడి పెట్టి, కౌలుదారులు పెద్దయెత్తున కౌలిచ్చి రేటొస్తుందన్న నమ్మకంతో చివరకు ఆ చేసిన ఉత్పత్తికి రేటు రాక కన్నీళ్లతో దుఖాన్ని దిగమింగుతున్నారు.

అధ్యక్షా, టమోట పంట విషయాన్ని చూడండి. చిత్తూరు జిల్లా మదనపల్లె టమోట పంట ఉత్పత్తికి ప్రసిద్ధి అనేది అందరికి తెలిసిందే. ఉదాహరణకు మదనపల్లె టమోటను చూడండి. ప్రతి సంవత్సరం టమోట రేటు కిలో పదహారు, పద్దెనిమిది, ఇరవై రూపాయలుంటే, మనమంతా కూడా హాహాకారాలు చేస్తున్నాం. అదే టమోట మార్కెట్‌లో గంపను విక్రయిస్తే, టమోట అర్థ రూపాయకు కూడా అమ్ముడుపోక, పంట కోయడమే దండగ అని రైతు పంటను దున్నెయడమో, కోసిన పంటను పారవేయడమో చేసి కన్నీళ్లు కార్చడం జరుగుతోంది. ప్రాసెసింగ్ యూనిట్‌లు లేకుండా, కోల్డ్ స్టోరేజ్ లేకుండా, రైతుకు ఆదాయం కల్పించే ఏర్పాటు చేయకుండా, అటు ఆహార ధాన్నాన్ని అమ్ముకోనివ్వరు, ఇటు కుళ్లిపోయే పంటలకు కోల్డ్ స్టోరేజ్‌గానీ, ప్రాసెసింగ్ గానీ రానివ్వరు. అలాగే వినియోగదారులకు ధరలను అదుపులో ఉంచరు, ఉత్పత్తి చేసినటువంటివారిని బయటకు రానివ్వరు. అలాంటప్పుడు ఇక వ్యవసాయం ఏ విధంగా బాగుపడుతుంది. వ్యవసాయంపై రాష్ట్రంలో సుమారు అరవై శాతం మంది ఆధారపడి జీవిస్తున్నారు. తలసరి ఆదాయం ఈ రాష్ట్రంలో రైతు కుటుంబాలది, కౌలుదారి కుటుంబాలది సంవత్సరానికి కేవలం పది వేల రూపాయలే. అంటే రాష్ట్రంలో మిగిలినవారి తలసరి ఆదాయం లక్షా ఐదు వేల రూపాయలుంటే, వ్యవసాయంలో ఉన్న పాపానికి రైతు కుటుంబం, కౌలుదారుల కుటుంబాల తలసరి ఆదాయం ఏడోవంతు అంటే సంవత్సరానికి పది వేల రూపాయలు.

(సమైక్యాంధ్ర ప్లకార్డులతో ప్రతిపక్ష పార్టీ సభ్యులచే నినాదాల కొనసాగింపు, సభకు అంతరాయం)

MR. DEPUTY SPEAKER: It is not correct. The House is adjourned for ten minutes.

(The House then adjourned at 11.47 a.m. for ten minutes).

మ.12.20

( విరామం అనంతరం సభ తిరిగి మ.12.27 గం. లకు ప్రారంభమైనది )

( గౌరవ ఉప సభాపతి అధ్యక్ష స్థానంలో ఉన్నారు )

(టీడీపీ సభ్యులు కొందరు పోడియం వద్దకు చేరుకొని " చీల్చొద్దు. చీల్చొద్దు. రాష్ట్రాన్ని చీల్చొద్దు " " జై సమైక్యాంధ్ర జై జై సమైక్యాంధ్రా " అంటూ నినాదాలు చేస్తూ - రాష్ట్రాన్ని సమైక్యంగా ఉంచండి తెలుగు జాతిని చీల్చకండి - అని రాసివున్న ప్లకార్డులను ప్రదర్శించారు. )

MR. DEPUTY SPEAKER : Minister for Finance will give the reply.

## 2011-2012 సంవత్సరానికి వార్షిక ఆదాయ - వ్యయ పట్టిక (బడ్జెటు) పై సాధారణ చర్చకు ఆర్థిక మంత్రి ప్రత్యుత్తరం

శ్రీ ఆనం రామనారాయణ రెడ్డి : అధ్యక్షా, 2011-12వ సంవత్సరపు వార్షిక బడ్జెట్‌ని మన శాసన సభలో ప్రవేశపెట్టిన తరువాత దాని మీద అభిప్రాయాలను అన్ని పక్షాల నాయకులు తెలియచేయవలసిన అవసరం ఉంది. అన్ని పార్టీల అభిప్రాయాలు తెలియచేసి ఈ బడ్జెట్‌ను మరింత వివరణాత్మకంగా ఈ రాష్ట్ర ప్రజానీక ప్రయోజనాలను కాపాడే విధంగా చేయడం ఆనవాయితీగా శాసన సభలో జరిగే ఒక ప్రక్రియ. దీని వల్ల ఈ రాష్ట్రంలో ఉన్న పేద, మధ్య తరగతి వర్గాల కుటుంబాలు, మిగిలిన అన్ని వర్గాల ప్రజల యొక్క కార్యక్రమాలను మరింతగా వేగవంతంగా చేయడానికి, రాష్ట్రంలో అనుకూలమైన వాతావరణం తీసుకురావడానికి రాష్ట్ర ప్రభుత్వంలో క్షేత్ర స్థాయిలో పరిశీలించే వ్యక్తులు, శాసనసభలో గౌరవమైన శాసన సభ్యులు అనేక సూచనలు చేస్తారని నేను ఆశించాను. మొదటిసారిగా బడ్జెట్‌ను ప్రవేశపెట్టిన సందర్భంలో గౌరవ సభ్యుల సూచనలు, సలహాలు రాష్ట్ర ప్రజల ప్రయోజనాలకు అద్దం పట్టే విధంగా ఉంటాయని కోరుకున్నాను.

మ.12.30

కానీ, బాధాకరమైన విషయమేమంటే, గౌరవ ప్రధాన ప్రతిపక్ష పార్టీ శాసన సభ్యులు బడ్జెట్ చర్చలో భాగస్వామ్యం కల్పించుకోకపోగా, ఇతర ప్రతిపక్ష పార్టీల వారిని కూడా చర్చలో మాట్లాడనీయకపోవడం చాలా బాధాకరంగా ఉంది. 2004వ సంవత్సరంలో మేము అధికారంలోకి వచ్చిన తరువాత, ప్రభుత్వ ప్రాధాన్యతలకు అనుగుణంగా బడ్జెట్ కేటాయింపులు చేయడం జరిగింది. 'అభివృద్ధి', 'సంక్షేమం' అనే రెండు అంశాల పట్ల నాటి నుండి నేటి వరకు ఈ ప్రభుత్వం కార్యక్రమాలను కొనసాగిస్తూ వస్తున్నది. ఆంధ్ర ప్రదేశ్ని అభివృద్ధి పథం వైపు తీసుకు వెళ్లడానికి కాంగ్రెస్ ప్రభుత్వం పనిచేస్తోంది. నాటి ముఖ్యమంత్రి డా.వై.ఎస్. రాజశేఖరరెడ్డి గారు, తరువాత ముఖ్యమంత్రిగా వచ్చిన పెద్దలు రోశయ్య గారు, నేటి ముఖ్యమంత్రి శ్రీ ఎన్. కిరణ్కుమార్ రెడ్డి గారు యు.పి.ఏ. ఛైర్ పర్సన్ సోనియాగాంధీ గారి నాయకత్వంలో కాంగ్రెస్ పార్టీ తీసుకొన్న నిర్ణయాలను, లక్ష్యాలను సాధించే దిశలో 'హరితాంధ్రప్రదేశ్'ని సాధించాలన్న లక్ష్యంతో పనిచేస్తోంది. ఈ రాష్ట్రాన్ని ప్రగతి పథం వైపు నడిపించాలన్న ఏకైక లక్ష్యంతో ఈ రాష్ట్ర ప్రభుత్వం పనిచేస్తోందని తెలియజేస్తున్నాను. ఎన్నో ఒడిదుడుకులు ఈ సంవత్సరం కూడా ఎదురైనా, ఆర్థిక వనరులను సమీకరించుకొంటున్నాం. మరిన్ని లక్ష్యాలు సాధించే దిశలో, మరిన్ని వనరులను సమీకరించుకొని ప్రభుత్వం పనిచేయడానికి సిద్ధంగా ఉంది. ఆర్థిక వనరులు చూసుకొంటూనే, వివిధ అభివృద్ధి కార్యక్రమాలను యధావిధిగా కొనసాగిస్తూ, సంక్షేమ రంగానికి అత్యధిక నిధులు సమకూర్చాలన్నదే మా ప్రధానమైన ఉద్దేశ్యంగా ఉందని తెలియజేస్తున్నాను. గడచిన ఐదు సంవత్సరాలుగా ఆర్థిక వనరుల నిర్వహణలో స్వీయ నియంత్రణను పాటించి చక్కని ఆర్థిక క్రమశిక్షణతో మన రాష్ట్రం దేశానికే ఆదర్శ ప్రాయంగా నిలిచిందని చెప్పడానికి నేను సంతోషిస్తున్నాను.

2008-09వ సంవత్సరం నాటికి రెవెన్యూ లోటుని జీరో స్థాయికి తీసుకురావడంతోబాటు, ద్రవ్య లోటుని జి.ఎస్.డి.పి.లో మూడు శాతానికి తగ్గించాలని ఎఫ్.ఆర్.బి.ఎమ్. చట్టంలో లక్ష్యాలు నిర్దేశించుకున్నాం. నిర్దేశించుకొన్న లక్ష్యం కంటే రెండు సంవత్సరాలు ముందుగానే అంటే 2006-07 నాటికే రెవెన్యూలోటుని పూడ్చి నిధులను సాధించి, 2.10 శాతానికి ద్రవ్య లోటు తీసుకువచ్చి పరిమితం చేయడంతోబాటు, ఈ విధానాన్నే తరువాత సంవత్సరాల్లో కూడా విజయవంతంగా కొనసాగిస్తున్నామని గౌరవ సభ్యులకు తెలియజేస్తున్నాను.

(కొంత మంది తెలుగు దేశం పార్టీ శాసన సభ్యులు పోడియం వద్ద 'జై సమైక్య ఆంధ్రా' 'జై జై సమైక్య ఆంధ్రా' అంటూ పలు మార్లు నినాదాలు చేశారు)

మా ప్రభుత్వం పన్నుల వసూళ్లలో అనేకమైన మార్పులను తీసుకువచ్చింది. అనేక విధానాలను రూపకల్పన చేశాక 2004-05 వ సంవత్సరం నుండి 2007-08వ సంవత్సరం వరకు పన్ను వసూళ్లలో సగటున 20 శాతం వృద్ధి నమోదైంది. 2008-09వ సంవత్సరం పన్ను ఆదాయం 15.85 శాతానికి పెరిగింది. కానీ, ఆర్థిక మాంద్యం వల్ల 2009-10వ సంవత్సరంలో పన్నుల వసూళ్లు కేవలం 5.45 శాతం మాత్రమే పెరుగుదల ఏర్పడింది. వీటన్నిటిని దృష్టిలో పెట్టుకొని పన్ను వసూళ్లపైన ఆర్థిక మాద్యం నుండి దీనిని మరింత ప్రభావితం చేయడానికి అనేక చర్యలు మా ఆర్థిక శాఖ, ఈ రాష్ట్ర ప్రభుత్వం తీసుకొన్నందువల్ల వాస్తవిక దృ కృథంతో 2011-12వ సంవత్సరంలో పన్ను వసూళ్లలో 19.44 శాతం పెరుగుదల ఉంటుందని ఆశిస్తున్నాను.

(అంతరాయం)

అధ్యక్షా, ఈ రాష్ట్ర ప్రజల యొక్క సంక్షేమం, అభివృద్ధి గురించి, ఈ గౌరవ సభ ద్వారా, బాధ్యతగా నేడు ప్రభుత్వం చెప్పాల్సిన అవసరం ఉంది. రాష్ట్ర ప్రజల సంక్షేమం, అభివృద్ధి కోసం, వారి అవసరాల నిమిత్తం పనిచేయాల్సిన బాధ్యత మనందరి పైనా ఉంది. రాష్ట్రంలో ఈనాడు ఒక పేద వాడు రేషన్ కార్డు అడగాలన్నా, పేద కుంటుంబాల వారు పెన్షన్ గురించి మాట్లాడాలన్నా, పేద కుటుంబంలోని విద్యార్థి చదువుకోవాలన్నా నేడు వారంతా ఈ శాసనసభ వైపు, శాసనసభలో జరిగే చర్చల వైపు, బడ్జెట్ ప్రతిపాదనల ఆమోదం వైపు ఎదురు చూస్తున్నారు. గడచిన సంవత్సరాల్లో రాష్ట్ర రైతాంగం అనేక ఒడిదుడుకులను ఎదుర్కొంది. తుఫానులు, వరదల వంటి బాధల నుండి రైతాంగం బయటపడింది. ఈనాడు వ్యవసాయ విధానం ఏ విధంగా ఉంటుంది, వ్యవసాయంపై ఈ ప్రభుత్వ విధానమేమిటా అని రాష్ట్ర రైతాంగం ఎదురుచూస్తున్న సందర్భంలో ఈ విధంగా ప్రభుత్వాన్ని అడ్డుకొనే ప్రయత్నం చేయడం సరైంది కాదని నేను గౌరవ సభ్యులకు మనవి చేస్తున్నాను.

ఈనాడు రాష్ట్ర ప్రభుత్వం సంక్షేమ రంగానికి కానీ, వ్యవసాయ రంగానికి గానీ అనేక రకాలైన విధానాలను రూపొందించింది. పూర్తి స్థాయిలో ప్రభుత్వాన్ని నడపడానికి ఈనాడు మేము బడ్జెట్ ప్రతిపాదనలు మీ ముందు ప్రవేశపెట్టాం. మీ ముందు రెండు మూడు అంశాలను చెప్పడానికి ప్రయత్నం చేస్తాను. గత సంవత్సరాలతో పోలిస్తే, 1994-95 సంవత్సరంలో ఈ రాష్ట్ర ప్రభుత్వం బడ్జెట్ కానీ, అప్పుగానీ కేవలం 17.2 శాతం అధికంగా ఉండేది. దాన్ని ఈనాడు రాష్ట్ర ప్రభుత్వం 9.95 శాతానికి తగ్గించింది. 2003-04 సంవత్సరంలో బడ్జెట్ కంటే అప్పులు 35శాతం ఎక్కువగా ఉండేవి. 2009-10వ సంవత్సరం బడ్జెట్‌లో 5.66 శాతానికి తగ్గించాము. బడ్జెట్‌లో కేంద్ర ప్రభుత్వ పన్నుల్లో రాష్ట్రం వాటా 16వేల826 కోట్లకు తీసుకురావడం జరిగింది. ఈ రాష్ట్ర ప్రభుత్వానికి కేంద్రంలో ఉన్న గ్రాంట్లు రూ.15,392 కోట్లు. మొత్తం రాష్ట్ర పన్నుల ఆదాయాన్ని రూ.56,438 కోట్లకు తీసుకు వచ్చాం. పన్నేతర ఆదాయం రూ. 12,339 కోట్లను ఏర్పాటు చేశాం. మొత్తం మీద బడ్జెట్ వ్యయం 2010-11 సంవత్సరానికి, ఒక లక్షా28 వేల542 కోట్లు. ఇందులో ప్రణాళిక వ్యయం రూ.47,558 కోట్లు. ప్రణాళికేతర వ్యయం 80,984 కోట్ల రూపాయలకు తీసుకురావడం జరిగింది. ప్రణాళికేతర రంగంలో జీతాలు, పెన్షన్స్ సబ్సిడీలు అన్నీ కలిపి కేటాయింపులు చేయడం జరుగుతోంది.

(కొంత మంది తెలుగు దేశం పార్టీ శాసన సభ్యులు పోడియం వద్ద 'జై సమైక్య ఆంధ్రా' 'జై జై సమైక్య ఆంధ్రా' అంటూ పలు మార్లు నినాదాలు చేశారు)

సంక్షేమానికి సంబంధించి పూర్తి స్థాయిలో ఈ ప్రభుత్వం చర్యలు తీసుకొంటోంది. ఈ ప్రభుత్వం సంక్షేమ రంగానికి 2010-11 సంవత్సరానికి రూ.40,311 కోట్లను కేటాయింపు చేశాం. ప్రత్యేకించి అల్ప సంఖ్యాక వర్గాల వారికి, అన్ని రంగాల వారికి సంబంధించిన కార్యక్రమాల నిమిత్తం రాష్ట్ర ప్రభుత్వం నిధులను కేటాయించింది. అయితే, ఈ రోజు ఏదేమైనా రాష్ట్ర ప్రజల సంక్షేమానికి మన ముఖ్యమంత్రి శ్రీ కిరణ్ కుమార్ రెడ్డి గారి నాయకత్వంలోని కాంగ్రెస్ ప్రభుత్వం కట్టుబడి ఉందని మీ ద్వారా ఈ రాష్ట్ర ప్రజలకు తెలియజేస్తున్నాను. కానీ, దురదృష్టమేమంటే, ప్రధాన ప్రతిపక్షంగా ఉన్న తెలుగుదేశం పార్టీ, కనీసం వారి నాయకుడు లక్షా 28వేల కోట్ల రూపాయల బడ్జెట్ ఈ రాష్ట్ర ప్రజల సౌకర్యార్థం ఏర్పాటు చేసినా, కనీసం ఒక్క మాట చెప్పడానికి కూడా ముందుకు రాకపోవడం శోచనీయం, దౌర్భాగ్యమని తెలియజేస్తున్నాను. రాష్ట్రంలో ఉన్న

ఎనిమిది కోట్ల మంది ప్రజలు అధికార పార్టీ ఏమి చేస్తుంది? ప్రతిపక్షం ఏమి చేస్తుంది? అని ఎదురు చూస్తున్నారు. ప్రతిపక్షం తన బాధ్యతల నుండి పారిపోతోందని నేను తెలియజేస్తున్నాను. ఈ విధానం సరైంది కాదని మనవి చేస్తున్నాను. ఈ రోజు ప్రధాన ప్రతిపక్ష నాయకుడు 'నాకు ఈ రాష్ట్రం రెండు కళ్లు' అని అంటారు. ఏ కంటి గురించి ఆలోచిస్తున్నారు? కుడి కంటి గురించి ఆలోచిస్తున్నారా? లేక ఎడమ కంటి గురించి ఆలోచిస్తున్నారా? రెండు కళ్లు మూసుకొని కబోదిలా ఈ రాష్ట్ర ప్రజానీకం యొక్క సంక్షేమాన్ని గాలికి వదిలేసిన విధంగా ఈనాడు ప్రధాన ప్రతిపక్షం ఉందని తెలియజేస్తున్నాను.

బడ్జెట్ ప్రసంగానికి ధన్యవాదాలు తెలిపేందుకు ఇతర పార్టీల నాయకులు మాట్లాడ్డానికి ప్రయత్నించారు. వారు చేసిన సూచనలు, అన్ని ఆలోచనలను, సమీక్షలను రాష్ట్ర ప్రజల యొక్క ప్రయోజనాల కోసం, ఎవరు ఏ కార్యక్రమాన్ని మా ముందు పెట్టినా, వాటిని దృష్టిలో పెట్టుకొని పనిచేస్తామని తెలియజేస్తున్నాను. రాష్ట్ర ప్రజల కోసం ఈ బడ్జెట్‌కు ఆమోదం తెలియజేయాల్సిందిగా కోరుతూ, అందరికి ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలియజేస్తూ సెలవు తీసుకొంటున్నాను.

మ.12-40

(Interruptions from the TDP Members. They were raising slogans JAI SAMAIKYANDHRA.)

MR.DEPUTY SPEAKER: Reply by the Hon'ble Minister for Finance is given. Now the House is adjourned to meet tomorrow at 9-00 a.m.

( The House then adjourned at 12.41 pm to meet again at 9-00 a.m. on 5th March 2011.)